


ఉదయం.

పది గంటలకి ఇంకా పది నిమిషా లుంది. దిన పత్రిక చూద్దామని ఆఫీసు రిక్రియేషన్ క్లబ్బులోకి వెళ్ళాను. అప్పటికే పది, పదిహేను మంది కూర్చుని ఉన్నారా గదిలో. కొందరు తెలుగు పేపర్లు చదువుతున్నారు. కొందరు ఇంగ్లీషు పేపర్లు చదువుతున్నారు. కథలు, పత్రికలు, సినిమా పత్రికలు, పిల్లల పత్రికలు. . . వారి వారి అభిరుచులనబట్టి తలో పత్రికా తిరగేస్తున్నారు. ఓ మూలగా కూర్చుని ఇద్దరు చదరంగం ఆడుతున్నారు. మరో పక్కన క్యారమ్సు ఆట సాగుతోంది. అరవై డెబ్భై మంది పని చేస్తున్న ఆఫీసుకు సంబంధించిన క్లబ్బు గనక దాదాపు అన్ని హంగులూ ఉన్నా యక్కడ.

ఇంగ్లీషునీ, తెలుగునీ కలిపి అరడజను దిన పత్రికలు వస్తా యక్కడికి. అయినా ఆ సమయంలో ఒక్కటీ ఖాళీగా లేదు. కొందరు పెద్ద మనుష్యులు పత్రిక చేతో పట్టుకుని, చదవకుండా బాతాఖానీ కొడుతున్నారు. నిజంగా చదవాలనుకున్న వాడు అలాంటి వారి చేతిలోంచి పత్రిక లాక్కోవటంలో తప్పు లేదు. కాని, అది సభ్యత కాదు.

ధూమపానం, కాఫీ సేవనం అలవాటున్న వారికి సమయానికి అవి అమరకపోతే ఎంత బాధగా ఉంటుందో, పత్రికా పఠనం అలవాటున్న వారి పరిస్థితి కూడా ఇంచుమించు అంతే. అది అలవాటవటం కన్న వ్యసనం అనటం సమంజసంగా ఉంటుంది.

నాకు పేపరు దొరకలేదు. చేసేదిలేక ఖాళీగా ఉన్న 'బ్లిట్జ్' అందుకున్నాను.

అంతకు ముందు రోజునే ట్రాన్స్‌ఫర్ మీద వచ్చి ఆ ఆఫీసులో చేరాను. కొద్ది మంది మాత్రమే పరిచయమయ్యారు. ఇంకా పరిచయం కావలసిన వాళ్ళు చాలా మంది ఉన్నారు.

ఆ సమయంలో అక్కడ ఉన్న వారిలో ఒక్క రంగారావు తప్ప మిగిలిన వారంతా అపరిచితులే. కనీసం వాళ్ళ పేర్లైనా తెలియవు నాకు.

'బ్లిట్జ్' తీస్తుండగా, పేపర్లోంచి తలెత్తి చూసిన రంగారావు "రండి, గురువుగారూ, రండి" అని కాస్త పక్కకి జరిగి బల్లమీద చోటు చూపించాడు నాకు.

అంతకు ముందు రోజు సాయంత్రమే పరిచయమయ్యాడు రంగారావు. కొత్త వారిని పరిచయం చేసుకోటానికి కావలసిన చొరవ, నేర్పు అతనిలో పుష్కలంగా ఉన్నాయి. నవ్వుతూ, నవ్విస్తూ, సరదాగా మాట్లాడతాడు. పరిచయమైన కొద్ది సేపట్లోనే నన్ను బాగా ఆకట్టుకున్నాడు.

బల్లమీద కూర్చోగానే అక్కడున్న వారిలో కొంత మందికి నన్ను పరిచయం చేశాడు. కొద్దిసేపు అదీ ఇదీ మాట్లాడుకున్న తరవాత "రామ్మూర్తిగారు కాఫీకి పిలిచారా నిన్న?" అన్నాడు రంగారావు.

రామ్మూర్తిగా రెవరో, కాఫీకి పిలవటం ఏమిటో నా కర్థం కాలేదు.

"రామ్మూర్తిగా రెవరు?" అన్నాను.

## చంద్రం

"రామ్మూర్తిగా రెవరో కాదు. మన ఆఫీసులోనే పని చేస్తున్నారు. సీనియర్ మోస్ట్ గురువుగారు. రేపో మాపో ప్రమోషన్ రాబోతూంది. ఇంకా పరిచయం కాలేదన్న మాట. అయినా, ఆయన పరిచయం గురించి మీరు బాధ పడ నక్కర్లేదు లెండి. ఆయన్నెవరూ పరిచయం చెయ్యనక్కర్లేదు. ఆయనే స్వయంగా వచ్చి మిమ్మల్ని పరిచయం చేసుకుంటాడు."

"ఆయన గురించి అంత ప్రత్యేకంగా చెబుతున్నా రేమిటి?" అర్థంకాక అడిగాను.


"ప్రత్యేకత గల వ్యక్తి కనక ప్రత్యేకంగా చెప్పవలసి వచ్చింది. ఆ ప్రత్యేకత ఏమిటని మళ్ళీ మీా రడుగుతారు. నాకు తెలుసు. అందుకనే ముందే చెప్తేస్తున్నాను. ఆయనకి—అనగా సదరు రామ్మూర్తి గారికి కొన్ని అలవాట్లు, కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. కొత్తగా ఎవరన్నా ఈ ఆఫీసుకు వచ్చినప్పుడు తొలి పరిచయంలోనే కాఫీకి పిలవటం ఆయన కలవాటు. అలాంటి ప్రైవేటు కార్యకలాపా లన్నీ ఆఫీసు బయట చెయ్యటం ఆయన సిద్ధాంతం... నిన్న సాయంత్రమే మిమ్మల్ని కాఫీకి పిలిచి ఉండవలసింది. ఎందుచేత పిలవలేదో?" అన్నాడు సాలోచనగా రంగారావు.

"నిన్న వేరే ఎంగేజ్‌మెంట్ ఉండి ఉంటుంది. ఇవ్వాళ తప్పకుండా పిలుస్తాడండి" అని అందించాడు, రంగారావు పక్కనే కూచున్న ఆంజనేయులు.

"ఇవ్వాళ ఎలాగా పిలుస్తాడండి. ఇవ్వాళ్టివరకు వాయిదా వెయ్యటమే ఆశ్చర్యంగా ఉంది నాకు" అంటూ పేపరు బల్లమీద పడేసి లేచాడు రంగారావు.

ఆఫీసు బ్రేక్ కావటం వల్ల ఒక్కొక్కరే లేచి ఆ గదిలోంచి బయటికి నడవసాగారు.

రామ్మూర్తిగారి గురించి రంగారావు చెప్పిన దాంట్లో అప్పట్లో నా కేం విశేషం కనిపించ లేదు. కొత్త వ్యక్తులు పరిచయమైనప్పుడు కాఫీకి పిలవటం ఒక మర్యాద. చాలా మంది అలా చేస్తుం



టారు. నా పుట్టుకు నేను అలా చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. దాని గురించి వాళ్ళింత విశేషంగా ఎందుకు చెబుతున్నారో నా కర్థం కాలేదు. ఆ విషయం క్లాస్‌రూమ్ లోనే మరిచి పోయాను.

* * *

సాయంత్రం.

ఆఫీసు నుంచి బయట పడ్డాను. మెయిన్ గేట్ దాటి ఇరవై గజాలు నడిచి ఉంటాను. వెనక నించి "ఏమండోయ్, గురువుగారూ" అన్న కేక వినిపించింది. ఆగి వెనక్కి తిరిగాను. సుమారు నలభై ఏళ్ళ వయసు గల వ్యక్తి పాత సైకిలు నడిపించు కొస్తున్నాడు.

దగ్గిర కొచ్చిన తరవాత "కొత్తగా వచ్చింది మీరా రేనా?" అన్నాడు. ఏ భావమూ ఇదమిత్థంగా వ్యక్తం కాలేదు స్వరంలో.

"అవునండి."

"వెరీ గ్లాడ్" అంటూ కాస్త ముందు కొచ్చి, "నేను రామ్మూర్తిని" అని తనను పరిచయం చేసుకుని, చనువుగా నా చెయ్యి అందుకుని 'షేక్' చేశాడు.

ఫార్మాలిటీస్ పూర్తయిన తరవాత నన్ను కొన్ని విషయాలు అడిగాడు రామ్మూర్తిగారు. ఆయన చాలా విషయాలు చెప్పాడు నే నడగకుండానే. నెమ్మదిగా అడుగులు వేస్తున్నాం.

నల్లగా, బొద్దుగా, తుమ్మ మొద్దులా ఉన్న రామ్మూర్తిగారి కను ముక్కు తీరుకూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. ఎత్తు పళ్ళు. బట్టతల. మొహాన అర్ధ రూపాయంత కాల్చిన మచ్చ.

అందానికీ తనకీ ఆగర్భ శత్రుత్వం అన్నట్టుండే రామ్మూర్తిగారు మాటకారి అన్న విషయం గ్రహించటానికి నాకెంతో టైమ్ పట్టలేదు.

సెంటర్లోకి వెళ్ళగానే "కాస్త కాఫీ తాగి పోదాం, రండి" అంటూ రాజ విలాస్ వేపు దారి తీశాడు.

వెంటనే నాకు రంగారావు అన్న మాటలు గుర్తొచ్చినాయి. చిన్నగా నవ్వుకుంటూ రామ్మూర్తిగారిని అనుసరించాను.

ఇడ్లీ, మినపట్టు, కాఫీ. . . తనే ఆర్డ రిచ్చాడు రామ్మూర్తిగారు. అవి పూర్తి చేస్తున్నంత సేపూ ఎన్నో విషయాల గురించి అనర్గళంగా మాట్లాడాడు. ఎదట ఉన్న వాడు కొత్తవాడు, అంతకు ముందే పరిచయమైన వాడు అన్న సంకోచ భావం ఏ కోశానా ఆయన కున్నట్టు నా కనిపించలేదు. పాత స్నేహితునితో మాట్లాడుతున్నంత ఉత్సాహంగా మాట్లాడేశాడు.

నాకో సెంటిమెంటుంది. హోటల్లో తిని, బిల్లు అవతలి వారితో ఇప్పించటం నాకు నచ్చదు. అందుకనే సర్వర్ రాసి తెచ్చిన బిల్లు నేనే లాక్కున్నాను. రామ్మూర్తిగారు అడ్డు చెప్పలేదు.

కౌంటర్లో బిల్లు చెల్లించి బయటికి వచ్చాము.

అప్పటికే పక్కనే ఉన్న పాన్ షాపులో రెండు మిఠాయి కిళ్ళీలకి ఆర్డ రిచ్చేశాడు రామ్మూర్తిగారు. ఒకటి నా కిచ్చి, ఒకటి తను తీసుకుని, పది రూపాయల కాగితం బయటికి తీశాడు.

"చిల్లర లేదండి" అన్నాడు షాపు వాడు.

"ఎట్లా మరి?" అతన్నే ప్రశ్నించాడు రామ్మూర్తిగారు.

"చిల్లరుంటే ఇవ్వండి."

నా దగ్గర చిల్లరుంది. రెండు కిళ్ళీలకి డబ్బు లిచ్చేశాను.

* * *

మరునాటి రోజు ఉదయం క్లబ్బులో రంగారావు మళ్ళీ ఆ విషయం కదిపాడు.

"ఏం గురువుగారూ, రామ్మూర్తిగారు కాఫీకి పిలిచారా నిన్న?"

"పిలిచారు." ఆ విషయంలో వాళ్ళంతగా ఎందుకు కుతూహల పడుతున్నారో అప్పటికీ నా కర్థం కాలేదు.

"నాకు తెలుసుగా—తప్పకుండా పిలుస్తాడు. పిలవకపోతే ఆశ్చర్యపోవాలి గాని, పిలిస్తే ఆశ్చర్యపోనక్కర్లేదు."

ఆ విషయంలో నా కంతగా ఇంట రెస్టు లేదు. అదే ధోరణిలో రంగారావు సంభాషణ కొనసాగించటం అంతకన్నా ఇష్టం లేదు. అందుకే వెంటనే టాపిక్ మార్చేశాను. నా ఉద్దేశ్యం గ్రహించాడు కాబోలు, అతనుకూడా ఆ విషయం గురించి మరేమీ మాట్లాడలేదు.

ఆ రోజు సాయంత్రం కూడా రామ్మూర్తిగారు బజార్లో తారస పడ్డాడు. ఇద్దరం కలిసి మళ్ళీ హోటల్‌కి వెళ్ళాం. పూరీ, కాఫీ తీసుకున్నాం. వేడి కాఫీ గబగబా తాగే అలవాటు లేని నేను నెమ్మదిగా తాగుతున్నాను. రామ్మూర్తిగారు వేగిరంగా తాగేసి రెండు టేబిళ్ళ అవతల కూర్చుని ఉన్న ఎవరో వ్యక్తి దగ్గర కెళ్ళి బాతాఖానీ వేసుకున్నాడు. సర్వర్ బిల్లు తెచ్చి నాముందు పెట్టాడు. బిల్లు చెల్లించి పిలిచేంత వరకూ అక్కణ్ణించి కదిలి రాలేదు రామ్మూర్తిగారు.

"నా క్లాస్‌మేటు. స్టేట్ బాంక్‌లో హెడ్ కాషియర్‌గా పని చేస్తున్నాడు. చిన్నప్పుడు ఒకే అల్లరి చేసేవాళ్ళం. మేమిద్దరం ఎప్పుడూ కలిసి తిరిగేవాళ్ళం" అంటూ అంతసేపూ తను మాట్లాడిన వ్యక్తి గురించి చెప్పాడు.

నిజమే అయి ఉండచ్చు — అనుకున్నాను నేను.

ఆ తర్వాత రోజు ఉదయం మళ్ళీ అడిగాడు రంగారావు. "నిన్న ఏ మాత్రం బిల్లు వేశారు రామ్మూర్తిగారు?"

అతని ధోరణి నాకు అంతుపట్టలేదు. ఏ విశేషమూ లేకపోతే రంగారావు మాత్రం పదే పదే ఆ ప్రసక్తి ఎందుకు తీసుకొస్తాడు? ఇందులో ఏదో కొంత మిస్టరీ ఉండే ఉండాలి! ఏమిటో తేల్చుకోవాలని మనసు పీకింది.

"మీ ఉద్దేశ్యం ఏమిటో నాకు సరిగా అర్థం కావటం లేదు."

"రెండు రోజులు వరసనే హోటల్ బిల్లు చెల్లించిన తర్వాత కూడా అర్థం కాలేదంటే చాలా ఆశ్చర్యంగా ఉంది!"

"మీ ధోరణి మరీ ఆశ్చర్యకరంగా ఉంది నాకు! అసలు విషయం ఏమిటో చెప్పకుండా సస్పెన్సులో పెట్టి చంపేస్తున్నారు నన్ను!"

"సరే, చెబుతా, వినండి. ముందు రెండు ప్రశ్నలకి సమాధానం చెప్పండి. మొన్నా, నిన్నా రామ్మూర్తిగారూ, మీరూ కలిసి హోటల్‌కి వెళ్ళారు. అవునా?"


"అవును."

"రెండు రోజులూ మీరే బిల్లిచ్చారు. ఇచ్చారా?"

"ఇచ్చాను. ఇద్దరు వ్యక్తులు కలిసి హోటల్ కెళ్ళినప్పుడు ఎవరో ఒకరు బిల్లు ఇస్తారు. ఇందులో విశేషమేముంది?"

"ఎవరో ఒకరు ఇవ్వటంలో విశేషం లేదు. రెండు రోజులూ ఒక్కరే ఇవ్వటం విశేషం! ముందు రోజు







# 'హెల్త్‌క్విజ్'


NO.43

గ్లూకోవిటా గ్లూకోజ్-D

# చెవుడు.




మాకు చేరిన మొదటి సరియైన జవాబులు గల 10 ఎంట్రీలకు 100 గ్రాముల 'గ్లూకోవిటా గ్లూకోస్' ప్యాకెట్లు పారితోషకముగా పంపబడును.

హెల్త్ క్విజ్ నం. 41లో పేర్కొనబడిన అన్ని విషయములు సరియైనవి.

రణగొణ ధ్వనులు అధికంగా ఉత్పన్నమయ్యే ఫాక్టరీలలో ఎక్కువకాలం పనిచేసేవారు వినికిడి సమస్యకు గురి అవుతారు.

ఇందులో పేర్కొనబడిన మూడు విషయాలలో ఒకటి తప్పు కావచ్చు తప్పయినచో సరియైన జవాబు వ్రాసి ఈ కూపన్‌ని పూర్తి చేసి, ఈరోజే క్రింది అడ్రసుకు పంపండి

అన్నీ కరెక్ట్/స్టేట్‌మెంట్ A / B / C * తప్పు

సరియైన జవాబు జతపరచబడినది

* తప్పయినది కొట్టివేయండి.

Health Quiz/ హెల్త్ క్విజ్ నం 43 (AP)
Post Box No 7004
Bombay–400 028.

పూర్తి పేరు ------------------------------

చిరునామా ------------------------------

డా: వి ఆర్ ప్రభు

హెల్త్ క్విజ్ నంబరు 43 లో ప్రశ్నలకు జవాబులు హెల్త్ క్విజ్ నంబరు 45 తో బాటు ప్రచురించగలము

---

నా ఇచ్చారు. రెండో రోజు ఆయన నెందు కివ్వగూడదూ ? అసలు మొదటిసారే ఆయనెందు కివ్వకూడదూ? ఇవ్వక పోవటమే కాదు, కనీసం ఆ ప్రయత్నం కూడా చేసి ఉండడు.''

సంజీవరావు అంత ఖచ్చితంగా చెప్పటం నాకు నిజంగా ఆశ్చర్యం కలిగించింది. ఒక్కసారి జరిగింది గుర్తు చేసుకున్నాను. మొదటి రోజు సర్వర్ చేతి లోంచి బిల్లు నేనే తీసుకున్నాను. కొత్త వ్యక్తిచేత బిల్లు ఇప్పించటం ఇష్టంలేక ఆ పని చేశాను. బిల్లు నేను తీసుకొంటుంటే రామ్మూర్తిగారు అడ్డు చెప్పలేదు. తను తీసుకోవటానికి ప్రయత్నించనూ లేదు.

రెండో రోజు సర్వర్ బిల్లు ఇచ్చే వేళకి రామ్మూర్తిగారు టేబుల్ దగ్గరే లేరు! మరో టేబుల్ దగ్గర ఫ్రెండ్‌తో మాట్లాడుతున్నాడు.

హోటల్ బిల్లు ఎదుటివారి నెత్తిన రుద్దటం నా కిష్టం ఉండదు. నిజమే. కాని, ఒకే వ్యక్తితో కలిసి వరసనే రెండుసార్లు వెళ్ళినప్పుడు ఒకసారి నేనిచ్చి, రెండోసారి అతను ఇవ్వటంలో నా కెలాంటి అభ్యంతరం ఉండదు. అది మంచి పద్ధతి కూడాను. ఎవ్వరికీ బాధగా ఉండదు.

అయితే, రెండో రోజు బిల్లు ఎగ నెయ్యటానికే ఆ సమయంలో ఎక్కడికి వెళ్ళాడా రామ్మూర్తిగారు? లేక నిజంగానే ఫ్రెండుతో మాట్లాడడానికి ఉండి, వెళ్ళాడా ?

## హెల్త్ క్విజ్ నం. 35 ఫలితాలు

### బహుమతి పొందినవారు

1. జి హరినాధ రెడ్డి, తిరుపతి
2. కిట్ శ్యామ్‌ప్రసాద్, న్యూ ఢిల్లీ—21
3. వై. వివేక్—విశాఖపట్నం
4. ఎమ్. ఎస్. నారాయణ, నెల్లూరు
5. ఎ. సుబ్రహ్మణ్యం, హైదరాబాదు
6. శ్రీమతి జి. ఎల్. గాయత్రి, కాశ్యపసాగరం
7. శ్రీమతి ఎ. భవాని, విజయవాడ
8. వి. రమేషచంద్ర, జగ్గయ్యపేట

